క్లుప్తంగా

ఎమ్మెల్యే నివాసంలో అయ్యప్ప పడిపూజ



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే దంపతులు

టేకులపల్లి: ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య నివాసం కోయగూడెంలో సోమవారం అయ్యప్ప పడిపూజ, భజన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇల్లెందు హరిహరి క్షేత్రం అర్చకుడు ప్రదీప్ పూజారి చేత అభిషేకం, మహా పడిపూజ, ప్రత్యేక పూజలు, గురుస్వామి గణేషన్ చేత భజన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



ఆవిష్కరిస్తున్న మంత్రి పొంగులేటి

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టీయూసీ నాయకులు ఎండీ రజాక్ తల్లితండ్రులైన రాజమహ్మద్ జాన్‌బీ పేర్లతో రుద్రంపూర్‌లో కొనసాగుతున్న స్వచ్ఛంద సంస్థ నూతన క్యాలెండర్లను సోమవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆవిష్కరించారు.

వైరా ఎమ్మెల్యేకు సన్మానం



కొత్తగూడెంఅర్బన్: వైరా ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ట్రస్ట్ సభ్యులు

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెంలోని గాంధీ పథం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు చింతల చెర్వు గెర్షోము ఆధ్వర్యంలో సోమవారం త్రీటౌన్ సెంటర్‌లో వైరా ఎమ్మెల్యే రాందాస్‌ను సన్మానించారు. కొత్తగూడెం స్థానికులుగా పేరున్న రాందాస్, వైరాలో ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఐక్యతా మహాసభను జయప్రదం చేయండి

టేకులపల్లి: మార్చి 3, 4, 5 తేదీలలో ఖమ్మంలో జరగనున్న మూడు విప్లవ పార్టీల ఐక్యత మహాసభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా టేకులపల్లి మండల కార్యదర్శి ధర్మపురి వీరబ్రహ్మాచారి పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. దేశంలో మారిన పరిస్థితులకు అనుగుణంగా మార్పులు చేసుకోవాల్సి ఉందన్నారు. మూడు పార్టీల ఐక్యత వలన కమ్యూనిస్టు విప్లవ ఉద్యమం బలపడుతుందన్నారు. కార్యక్రమంలో జరుపుల సుందర్, బానోత్ లింగ, భూక్యా పంతులు, బానోతు జగన్, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

2024కు ఘనంగా స్వాగతం..

2023కు వీడ్కోలు పలికి 2024కు ఘన స్వాగతం పలుకుతూ ప్రజలు సంబురాలు చేసుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి 12 గంటల నుంచి హ్యాపీ న్యూ ఇయర్... అంటూ సంబురాలు అంబరాన్నంటాయి. సోమవారం కేక్‌లు కట్ చేసి, స్వీట్లు పంచి ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు. మహిళలు, చిన్నారులు ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులను తీర్చిదిద్దారు. అదేవిధంగా నూతన వస్త్రాలు ధరించి ఆలయాలు, చర్చిలు. మసీదులకు వెళ్లి పూజలు, ప్రార్థనలు, నమాజ్‌లు నిర్వహించారు. బేకరీ, స్వీటు, వస్త్ర దుకాణాలు కొనుగోలుదారులతో కళకళలాడాయి. వివిధ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు, ఉద్యోగ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. స్థానిక ప్రజాప్రతినిధులు వేడుకల్లో పాల్గొని నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరించారు. – సాక్షి నెట్‌వర్క్



చుంచుపల్లి తండా చర్చిలో న్యూ ఇయర్ వేడుకలు



జూలూరుపాడు: బిలీవర్స్ చర్చిలో...



టేకులపల్లి: కోయగూడెంలో ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు చెబుతున్న ఇల్లెందు సబ్ డివిజన్ పోలీసులు







కొత్తగూడెం వన్‌టౌన్‌లో కేక్ కట్ చేస్తున్న డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, సెయింట్ ఆండ్రూస్ చర్చిలో ప్రార్థనలు, కేక్ కట్ చేసి సంబురాల్లో యువకులు



టేకులపల్లిలో ముగ్గు వేస్తున్న బాలికలు



పెంతెకొస్తు చర్చిలో న్యూ ఇయర్ వేడుకలు



సుజాతనగర్: కేక్ కట్ చేస్తున్న నాయకులు



పాల్వంచ: కస్తూర్బా స్కూల్ విద్యార్థులు, అనాథలకు వస్తువులను అందజేస్తున్న పాస్టర్లు



పాల్వంచరూరల్: సంబురాల్లో పాల్గొన్న దివ్యాంగులు



కొత్తగూడెంరూరల్: పేదలకు చీరలు అందజేస్తున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



ఇల్లెందు: జీఎం కార్యాలయంలో కేక్ కట్ చేసి తినిపిస్తున్న జీఎం జాన్ ఆనంద్



సూపర్‌బజార్(కొత్తగూడెం): తెలంగాణ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో



కొత్తగూడెంఅర్బన్: చర్చిలో ప్రార్థన చేస్తున్న భక్తులు



సుజాతనగర్: సింగభూపాలెంలో చర్చిలో కేక్ కట్ చేస్తున్న చిన్నారులు

సింగరేణి డైరెక్టర్లకు శుభాకాంక్షలు



డైరెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న అసోసియేషన్ నాయకులు

సింగరేణి(కొత్తగూడెం): నూతన సంవత్సరం సందర్భంగా సింగరేణి ప్రధాన కార్యాలయంలోని డైరెక్టర్ ఈఅండ్‌ఎం సత్యనారాయణరావు, డైరెక్టర్ ఆపేషన్స్ ఎన్వీకే శ్రీనివాస్‌కు, డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ వెంకటేశ్వరరెడ్డిలకు, జీఎంలు హనుమంతరావు, జీఎం బసవయ్య, జీఎం సీపీపీ జక్కం రమేష్‌లకు వారి కార్యాలయంలో వేర్వేరుగా సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఆంతోటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్తగూడెం ఏరియాలో కొంతకాలం క్రితం సర్వే చేసి ఉన్న రాంపురం, పెనగడప ఓసీతోపాటు, వీకే–7షాఫ్ట్ గని అనుమతులు వీలైనంత త్వరలో సాధించే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఈ ఆర్థిక సంవత్సరంలో సంస్థ నిర్దేశించుకున్న వార్షిక లక్ష్యసాధనకు మీ వంతు సహకారం అందించాలని కోరారు. స్పందించిన అధికారులు తాము అదేపనిలో ఉన్నామని, కొత్తగనులు వస్తే సంస్థలో నిక్షేపాలు మన ఆధీనంలో ఉంటాయని, అంతేకాకుండా కార్మికులకు ఉపాధి, సంస్థ మనుగడపై సమీక్ష నిర్వహించుకోనున్నట్లు తెలిపారు. జిమ్మిడి మల్లేష్, బండెల విజేందర్, మోరే రమేష్‌కుమార్, మీసాల శ్రీహరి, వంగపండ్ల సుమన్, విక్టర్ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో



కేక్ కట్ చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

జూలూరుపాడు: వెంగన్నపాలెం గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు దెబ్బెందుల సాయికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ సముద్రాల పవన్‌లు కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఇసనపల్లి నాగరాజు, కొమ్మిగిరి అప్పయ్య, దేవరకొండ రమేష్, కాకటి గోపి, మోదుగు రామ్‌కుమార్, కాకటి వెంకట్, టి.కార్తీక్, సుందరం, పవన్ పాల్గొన్నారు. బిలీవర్స్ చర్చిలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. పాస్టర్ ఎలీషా ఆధ్వర్యంలో క్రైస్తవులు సామూహిక ప్రార్థనలు నిర్వహించి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

యూత్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు

ఇల్లెందురూరల్: నూతన సంవత్సరం సందర్భంగా మండలంలోని బొజ్జాయిగూడెం గ్రామంలో సోమవారం మహిళలకు ముగ్గులు, తాడాట, కుర్చీలాట పోటీలు నిర్వహించారు. గ్రామంలోని మహిళలందరూ ఉదయమే క్రీడా మైదానానికి చేరుకొని ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకుని పోటీలలో పాల్గొన్నారు. గ్రామంలోని యువతులు డ్యాన్స్ చేస్తూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. అనంతరం విజేతలకు గ్రామ పెద్దలు బహుమతులు అందజేశారు.

వాలీబాల్ పోటీలు..

యంగ్‌తరంగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా నిర్వహిస్తున్న 19వ నియోజకవర్గ స్థాయి వాలీబాల్ పోటీలను గ్రామపంచాయతీ సర్పంచ్ చీమల వెంకటేశ్వర్లు సోమవారం ప్రారంభించారు. మాట్లాడుతూ.. 18 ఏళ్లుగా వాలీబాల్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తిని ప్రజాప్రతనిధులు, పెద్దల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. కార్యక్రమంలో కొర్స కోటయ్య, బద్ధం నగేష్, మాధవరావు, కుంజ శ్రీనివాస్, కోరం బాబురావు, కుంజ లక్ష్మీనారాయణ, కొడెం రమేష్, కుంజ రాకేష్, పాదెం ప్రశాంత్, మునికుమార్ పాల్గొన్నారు.



ముగ్గుల పోటీలో పాల్గొన్న యువతులు

నేడు గ్రామసభలు

సుజాతనగర్: ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణలో భాగంగా సర్వారం, సుజాతనగర్, గరీబ్‌పేట గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో మంగళవారం గ్రామసభలను నిర్వహించనున్నట్లు మండల అధికారులు సోమవారం తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఇల్లెందు: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేయతలపెట్టిన ఆరు గ్యారంటీల అమలు కోసం గ్రామసభలు మళ్లీ మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. మున్సిపాలిటీలో 2వ తేదీన 7, 8, 9వ వార్డులో గ్రామసభలు నిర్వహించనున్నట్లు కమిషనర్ నవీన్ సోమవారం విలేకరులకు తెలిపారు.

ఇల్లెందురూరల్: ప్రజాపాలన గ్రామ సభలు మంగళవారం మూడు గ్రామపంచాయతీలలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ బాలరాజు తెలిపారు. బాలాజీనగర్, మామిడిగూడెం, సుభాష్‌నగర్, రేపల్లెవాడ గ్రామపంచాయతీలతోపాటు ఇప్పటివరకు గ్రామసభలు నిర్వహించిన చోట్ల ఇంకా దరఖాస్తులు ఇవ్వాల్సిన వారు నేరుగా గ్రామపంచాయతీ కార్యాలయంలో అందజేసి రశీదు తీసుకోవాలని సూచించారు.

టెలిఫోన్ డైరెక్టరీని ఆవిష్కరించిన జడ్జి



ఆవిష్కరిస్తున్న న్యాయమూర్తి కీర్తి చంద్రికారెడ్డి

ఇల్లెందు: ఇల్లెందు పట్టణ ప్రముఖులు నోటరీ న్యాయవాది దంతాల ఆనంద్ రూపొందించిన టెలిఫోన్ డైరెక్టరీ వల్ల ఎంతో ఉపయోగం ఉందని ఇల్లెందు కోర్టు న్యాయమూర్తి దేవరపల్లి కీర్తి చంద్రికారెడ్డి అన్నారు. సోమవారం కోర్టు హాల్‌లో టెలిఫోన్ డైరెక్టరీని ఆమె ఆవిష్కరించి పట్టణ ప్రజలకు, న్యాయవాదులకు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మాట్లాడుతూ... న్యాయవాదులు సేవా రంగంలో ముందుండాలని, ప్రజల కోసం మరిన్ని సేవలు అందించాలని కోరారు. ఆనంద్ సేవలు మనందరికీ ఆదర్శమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో న్యాయవాదులు బార్ అసోసియేషన్ అధ్యక్షులు మామిడి సత్యప్రకాష్, భూక్యా రవికుమార్, కె.ఉమామహేశ్వరరావు, పి.బాలకృష్ణ, తుమ్మలపల్లి ప్రభాకర్, సుడిగాలి వెంకటనర్సయ్య, పెద్దూరి వెంకట నర్సయ్య, పిరమిడ్ వెంకటేశ్వర్లు, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

బొగ్గు రవాణా చార్జీలు పెంచండి



మాట్లాడుతున్న రామానాయక్

టేకులపల్లి: బొగ్గు రవాణాకు టన్నుకు రూ.180 చెల్లించాలని టేకులపల్లి టిప్పర్, లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాణోతు రామా నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం టేకులపల్లిలోని కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కోయగూడెం ఓపెన్ కాస్టు నుంచి ఇల్లెందు సీహెచ్‌పీకి బొగ్గు రవాణా చేసేందుకు సింగరేణి సంస్థ టెండర్లను పిలవడం జరిగిందన్నారు. గతంలో టెండర్లు వేసిన కాంట్రాక్టర్లు తమకే దక్కాలనే ఉద్దేశ్యంతో తక్కువ ధరకే టెండర్ వేశారని దాని వలన టిప్పర్, లారీ ఓనర్లు తీవ్రంగా నష్టపోయినట్లు తెలిపారు. ఈసారి అలా జరగకుండా టెండర్లు వేసే కాంట్రాక్టర్లు టేకులపల్లి అసోసియేషన్ నిర్ణయించే రూ.180 ధర చెల్లించే విధంగా టెండర్లు వేయాలని కోరారు. లారీల విడిభాగాల రేట్లు, డీజిల్, వేతనాలు, రోడ్ ట్యాక్స్, ఇన్సూరెన్స్‌లు ప్రతి సంవత్సరం పెరుగుతున్నాయని, కాంట్రాక్టర్లు మాత్రం తక్కువ ధరకే టెండర్లు వేయడం సరైంది కాదన్నారు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల లారీ యజమానులు, దీనిపై ఆధారపడి జీవిస్తున్న కార్మికుల జీవనోపాధి ప్రశ్నార్థకంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. యూనియన్ నిర్ణయించిన రేట్లకు టెండర్ వేయకపోతే యజమానులు కుటుంబ సమేతంగా ఆందోళనలు చేపడతామని, బొగ్గు రవాణాను అడ్డుకుంటామని, జరగబోయే చర్యలకు కాంట్రాక్టర్లే బాధ్యత వహించాలని హెచ్చరించారు. నరసింహారావు, మోహన్, రామారావు పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు

సింగరేణి(కొత్తగూడెం): రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, ప్రచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టీయూసీ నాయకులు ఎండీ రజాక్ సోమవా రం ఖమ్మంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, మంత్రి ఆశీస్సులు పొందారు. మంత్రిని కలిసిన వారి లో ఆళ్లమురళి, తూము చౌదరి, నాగేంద్రత్రివేది, నాగ సీతారాములు, రజాక్, గోపు కు మార్, చిలక రాజయ్య, చెరిపెల్లి నాగరాజు, విప్లవరెడ్డి, భీముడు, గౌస్, సత్తార్, సిహెచ్ కుమార్, నటరాజు, వెజ్జాల శ్రీనివాస్, కొమరయ్య,భాను కమల్, చిరంజీవి, శంకర్‌బా బు, రమాకంత్ వినయ్,నాగేశ్వరరావు, నాగుల శంకర్, కృష్ణ, పోశం శ్రీను, భరత్, రాజశేఖర్,గౌస్, మోహన్‌రెడ్డి, రాందాని, పరుశురామ్, రమేష్, క్రాంతి, నర్సింహారావు పాల్గొన్నారు.

పత్తి రైతులకు కూలీల కొరత..



సింగభూపాలెంలోని పంట చేలో కారిపోతున్న పత్తి

కూలీల కొరత కారణంగా మండల వ్యాప్తంగా పత్తి రైతులు ఇబ్బంది పడుతున్నారు. కూలీలు దొరకకపోవడంతో ఏం చేయాలో పాలుపోక రైతులు తలలు పట్టుకుంటున్నారు. క్రిస్మస్, ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ, కొత్త సంవత్సరం తదితరములతో కూలీలు పనులకు రావడం లేదు. ఓ వైపు వరినాట్లు ప్రారంభం కావడంతో పత్తితీతకు కూలీలు ఆసక్తి చూపడం లేదు. దీంతో చేలల్లో చెట్ల నుంచి పత్తి కారిపోతోంది. చెడువానలు వస్తే పరిస్థితి ఎలా ఉంటుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. - సుజాతనగర్

ఇంటింటికీ అయోధ్య అక్షింతల పంపిణీ

ధర్మ స్వరూపుడైన శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన అయోధ్యాపురిలో 22న జరగనుంది. ఈ క్రమంలో మారుమూల గ్రామాలకు కూడా అక్షింతలను పంపిణీ చేస్తున్నారు. ఇందులో భాగంగా విశ్వహిందూ పరిషత్, శ్రీరామ తీర్థ ట్రస్ట్ ఆధ్వర్యంలో కౌసల్యా తనయుడి జన్మస్థలి అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలతో సోమవారం కొత్తగూడెం, ఇల్లెందు నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో శోభాయాత్ర నిర్వహించారు. ఇంటింటికీ అక్షింతలతో పాటు, అయోధ్య రామాలయ విగ్రహ నమూనా, ప్రతిష్ఠ ఆహ్వాన పత్రికను అందజేశారు.

ఇల్లెందు: పట్టణంలోని 1వ వార్డు కోదండ రామాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయోధ్య నుంచి తెచ్చిన అక్షింతలను భక్తులకు పంపిణీ చేశారు. సోమవారం ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ నెల 22న అయోధ్యలో రామాలయంలో శ్రీరామ చంద్రమూర్తి విగ్రహావిష్కరణ చేయనున్నారు. ఈ క్రమంలో ఆయోధ్య నుంచి మారుమూల గ్రామాలకు కూడా అక్షింతలు పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ వారా రవి, గ్రామస్తులు సీహెచ్ వెంకన్న, పూజారి పాల్గొన్నారు.

చుంచుపల్లి: విశ్వహిందూ పరిషత్, శ్రీరామ తీర్థ ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్య నుంచి వచ్చిన శ్రీరామ జన్మభూమి అక్షింతలతో సోమవారం రుద్రంపూర్‌లో శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చుంచుపల్లి ఎంపీపీ బాదావత్ శాంతి హాజరయ్యారు. శోభయాత్రలో లట్టి జగన్మోహన్, పులికంటి శ్రీనివాస్, అయ్యప్ప దీక్ష గురుస్వామి గుమ్మడి శ్రీనివాస్, సుంకర శ్రీనివాస్, బజరంగ్ దళ్ జిల్లా ప్రముఖులు మెరుగు చింతేశ్వర్, రాజా సత్యనారాయణ, తివారి, బడే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి(కొత్తగూడెం): అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలు చుంచుపల్లి మండలంలోని రుద్రంపూర్‌కు సోమవారం చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఎంపీపీ బాదావత్ శాంతి ఆధ్వర్యంలో శోభయాత్ర నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ.. ఈ అక్షింతలు మంగళవారం ఇంటింటికీ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో లట్టి జగన్మోహన్, పులికంటి శ్రీనివాస్, అయ్యప్ప మాలధారులు పాల్గొన్నారు.

సుజాతనగర్: శ్రీరామ జన్మభూమి క్షేత్ర ట్రస్ట్ ద్వారా దేశవ్యాప్తంగా పంపిణీ చేస్తున్న శ్రీరామ అక్షింతల శోభాయాత్రను మండలంలోని సర్వారం , పాత అంజనాపురం గ్రామాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ శ్రీరామ అక్షింతలతో పాటు, అయోధ్య రామాలయ విగ్రహ నమూనా, ప్రతిష్ఠ ఆహ్వాన పత్రికను అందజేశారు. 15వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో పూజారి వేణు, ట్రస్ట్ సభ్యులు తాళ్లూరి ధర్మారావు, పోటు కేశవరావు, ఇంటూరి జనార్ధన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

జూలూరుపాడు: అయోధ్య రాముని సేవిత అంక్షితలను ధర్మజాగరణ ఆధ్వర్యంలో సోమవారం రామభక్తులు శోభాయాత్ర నిర్వహించారు. కాకర్ల, గుండెపుడి, రాజారావుపేట గ్రామాల్లో రామభక్తులు శ్రీరాముని అంక్షితలను శోభాయాత్ర నిర్వహించారు. ఆలయాల్లో కలిశంతో కూడిన అంక్షితలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికి అంక్షితలను పంపిణీ చేశారు.



జూలూరుపాడు: కాకర్ల శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో రామభక్తులు



సింగరేణి(కొత్తగూడెం): రుద్రంపూర్‌లో అక్షింతలతో శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు



ఇల్లెందు: ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు



సుజాతనగర్: పాత అంజనాపురంలో శోభాయాత్ర